తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

# నల్లగొండ జిల్లా రాజపత్రము

ఎక్స్‌ట్రార్డినరి

# NALGONDA DISTRICT GAZETTE

EXTRAORDINARY

Published by authority

NOTIFICATION BY GOVERNMENT

No. 167 NALGONDA TUESDAY Dt. 27-08-2019

తెలంగాణ ప్రభుత్వం

రెవెన్యూ (భూసేకరణ) శాఖ

G1/4721/2019 తేది: 23.08.2019

ఫైల్ నెం.డి/2389 /2018 తేది. 17.08.2019

ఫారం-సి

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన, కేంద్ర భూసేకరణ చట్టం, 2013 (చట్టం నెం.30/2013) సెక్షన్ 11(1) క్రమము మరియు 10ఎ మినహాయింపు ననుసరించి (రూల్ 6/12 చూడుము)

ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లముల గ్రామంలో భూమి విస్తీర్ణం ఎ.1.32 గుం. ప్రజాప్రయోజనార్థం ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం, ఎ.యం.ఆర్. యస్.యల్.బి.సి., నల్లగొండ నీటి పారుదలకు కాలువల నిర్మాణం కొరకు భూమి అవసరం ఉన్నదని భావించినందున, భూసేకరణకై ఇట్టి ప్రకటన జారీచేయనైనది.

కావున, ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లముల గ్రామంలో సుమారుగా విస్తీర్ణం ఎ.1.32 గుం. గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్

గ్రామం: బ్రాహ్మణవెల్లముల మండలం: నార్కట్ పల్లి జిల్లా: నల్లగొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూమి విధం | భూమి రకం | భూసేకరణలో పోవు విస్తీర్ణం ఎ.గుం. | భూమి పై ఆసక్తి (హక్కు) గల వ్యక్తి పేరు మరియు తండ్రి పేరు | చెట్లు, నిర్మాణాలు మరియు మిగతా వివరములు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| LMC D1 5R MINOR REACH FROM KM 0.319 TO KM 0.500 | | | | | | |
| 1 | 105 | పట్టా | మెట్ట | 0.10 | నన్నూరి రాధా రెడ్డి భర్త వెంకటపాపి రెడ్డి (E)<br>కల్లూరి నర్సింహ్ తండ్రి లింగయ్య (P)<br>వాన్గాల లింగయ్య తండ్రి రామచంద్ర(P)<br>వెల్వేంల పిచ్చమ్మ భర్త అంజి రెడ్డి(P) | లేవు |
| 2 | | | | 0.04 | రోడ్డు | లేవు |
| 3 | | పట్టా | మెట్ట | 0.15 | పల్లె నరేందర్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి | లేవు |
| 4 | 106 | పట్టా | మెట్ట | 0.28 | పెద్దబావి నర్సింహ్మా రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి | లేవు |
| | | పట్టా | మెట్ట | 0.15 | నన్నూరి రాధా రెడ్డి భర్త వెంకటపాపి రెడ్డి (E)<br>పెద్దబావి పుష్పలతా భర్త వెంకట్ రెడ్డి (P)<br>పెద్దబావి మౌనిక భర్త వెంకట్ రెడ్డి (P) | |
| | | | మొత్తము | 1.32 | | |

Scanned by CamScanner

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు తెలంగాణ (సవరణ) చట్టం, 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన, కేంద్ర భూసేకరణ చట్టం, 2013 (చట్టం నెం.30/2013) సెక్షన్ 11(1) మరియు 10ఎ మినహాయింపు ననుసరించి సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ, భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, నల్లగొండ మరియు తహశీల్దార్, నార్కట్ పల్లి గారి కార్యాలయములలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా కార్యాలయము పనిదినములలో మరియు పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు రెవెన్యూ డివిజనల్ అధికారి, నల్లగొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే, భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టటానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ కొరకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ముందస్తూ అనుమతి లేకుండా, ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకాలు, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యాజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల మరియు నష్టపరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కొరకు చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నల్లగొండ గారికి లిఖిత పూర్వకముగా ప్రకటన జారీ చేసిన 60 (అరవై) దినముల లోపల తెలియజేయవలసి ఉన్నది.

సం/-

డా.గౌరవ్ ఉప్పల్, ఐ.ఏ.యస్.,

జిల్లా కలెక్టర్, నల్గొండ

Scanned by CamScanner